ఓటరుగా నమోదు చేసుకోవాలి

ఇంద్రవెల్లి, నవంబర్ 22: 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆర్ఐ మెస్రం లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం ఏమాయికుంట గ్రామ పంచాయతీ పరిధిలోని రమాయినగర్, సుందర్‌నగర్‌ను ఆయన సందర్శించారు. గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. కొత్తగా ఓటు హక్కును నమోదు చేసుకున్న 115 మంది వివరాలను సేకరించి రికార్డులో నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

1న హైదరాబాద్‌లో మాలల సింహగర్జన

ఎదులాపురం, నవంబర్ 22 : హైదరాబాద్‌లో డిసెంబర్ 1వ తేదీన నిర్వహించే మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రమేశ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆదిలాబాద్‌లోని ప్రెస్ క్లబ్‌లో గర్జనకు సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు మల్లన్న, సంయుక్త కార్యదర్శి రాజేశ్వర్, అశోక్, అసోసియేషన్ అధ్యక్షుడు సుభాష్, రాఘవేంద్ర, రఘు, పోచన్న, రాములు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వే ఆన్‌లైన్ ప్రక్రియపై శిక్షణ

బోథ్, నవంబర్ 22 : మండలంలోని 33 గ్రామ పంచాయతీల పరిధిలో చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఆన్‌లైన్ ప్రక్రియపై శుక్రవారం రైతు వేదికలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. 37 మంది డాటా ఎంట్రీ ఆపరేటర్లకు ఎంపీడీవో రమేశ్, ఎంపీవో జీవన్ రెడ్డి శిక్షణ ఇచ్చారు. ఆన్‌లైన్‌లో ఫార్మట్ ప్రకారం సర్వే వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఏపీవో జగ్దేరావ్, పంచాయతీల కార్యదర్శులు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

దస్తురాబాద్,నవంబర్22 : విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి సారించాలని డాక్టర్ విజయ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీలో వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఈవో శైలేందర్ కన్నయ్య, ఉపాధ్యాయులు, వైద్యసిబ్బంది సంతోష్, మల్లేశ్, ఆశకార్యకర్త పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి

ఖానాపూర్ టౌన్, నవంబర్ 22 : ఖానాపూర్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పటుకు కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్‌రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని పలు ప్రైవేటు పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న పట్టభద్రులను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ట్రస్మా డివిజన్ అధ్యక్షుడు పుప్పాల మల్లేశ్, ప్రభాకర్, విద్యాలత, రాజన్న, స్వామి, శ్రీనివాస్ ఉన్నారు.

సమగ్ర సహాయాన్ని అందిస్తాం

● నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల

మట్లాడుతున్న నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల

నిర్మల్ అర్బన్, నవంబర్ 22 : పోలీసులు అంటే ఎప్పుడు అరెస్టులు, కేసులు అనేవి కాకుండా విడిపోయిన కుటుంబాలకు సమగ్రమైన సహాయాన్ని అందిస్తాయని నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల అన్నారు. శుక్రవారం నిర్మల్‌లో ఏర్పాటు చేసిన దాంపత్య దీపం వెలగనిద్దాం..దేదీప్యమానంగా మాది భరోసా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు భరోసా కేంద్రాల ద్వారా విడిపోయిన కుటుంబాలకు కౌన్సెలింగ్ ఇచ్చి వారిని కలిపే బాధ్యతను తీసుకున్నామన్నారు. ఫిబ్రవరి 18, 2024 సంవత్సరంలో ఏర్పడిన భరోసా కేంద్రంలో 176 జంటలు సంప్రదించగా ఇందులో 52 జంటలను కలపడం జరిగిందన్నారు. భరోసా కేంద్రం జిల్లా ప్రజలకు అన్ని రకాల సేవలను అందిస్తుందని నిర్భయంగా పోలీసుల సేవలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు, మహిళా ఎస్ఐలు సుమాంజలి, సుమలత, జ్యోతిమణి, పెర్సిస్ జిల్లా పోలీసు అధికారుల కుటుంబ సభ్యులు, భరోసా సెంటర్ సిబ్బంది, షీటీం సభ్యులు పాల్గొన్నారు.

దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

● నిర్మల్ అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ● జిల్లా స్థాయి దివ్యాంగుల క్రీడోత్సవాలు ప్రారంభం

క్రీడా పోటీలు ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

నిర్మల్ చైన్‌గేట్, నవంబర్ 22 : దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని నిర్మల్ అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం నిర్మల్ ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి దివ్యాంగుల క్రీడోత్సవాలను ప్రారంభించారు. దివ్యాంగులకు రన్నింగ్, షాట్‌పుట్, చెస్, వీల్‌చైర్ పరుగు, క్యారం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయిలో రాణించిన దివ్యాంగ క్రీడాకారులను రాష్ట్రస్థాయికి పంపనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ స్ఫూర్తితో పోటీలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో డీఆర్డీవో విజయలక్ష్మి, డీఈవో రామారావు, సీడీపీవో నాగమణి, ఏసీడీపీవో నాగలక్ష్మి, వివిధ దివ్యాంగుల సంఘాల నాయకులు సాయన్న, ఇసాక్ అలీ, సాక్‌పెల్లి సురేందర్, మహేశ్, డీడబ్ల్యూవో కార్యాలయ సిబ్బంది మూర్తి, స్వాతి, మధుసూదన్, నిరంజన్‌రెడ్డి, దివ్యాంగులు, వ్యాయామ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

జనశక్తి దళ ఏర్పాటు, హత్య కుట్ర భగ్నం

● రివాల్వర్లు స్వాధీనం, నలుగురి అరెస్ట్
● వారణాసి నుంచి తరలిస్తుండగా
● ఆదిలాబాద్ వద్ద పట్టుకున్న పోలీసులు

వివరాలు వెల్లడిస్తున్న ఆదిలాబాద్ ఎస్పీ గౌష్ ఆలం

ఆదిలాబాద్, నవంబర్ 22 (నమస్తే తెలంగాణ) : ఆంధ్రప్రదేశ్ కర్నూల్ జిల్లాలో నిషేధిత జనశక్తి దళం పునర్నిర్మాణంతో పాటు, సూర్యాపేట జిల్లాలో ఓ వ్యక్తిని ప్రతీకార హత్యకు పన్నిన కుట్రను ఆదిలాబాద్ పోలీసులు భగ్నం చేశారు. ఈ కేసులో సంబంధం ఉన్న నలుగురిని అరెస్ట్ చేశారు. ఈ కేసులో ఏ1గా వొట్టి వెంకట్ రెడ్డి, సున్నిపేట గ్రామం, నంద్యాల జిల్లా, ఏ2గా మైల దిలిప్ తులసీవరం, నంద్యాల జిల్లా, ఏ3గా ఆవులపాటి హిమకాంత్ రెడ్డి, నంద్యాల, ఏ4గా నల్లగొండ జిల్లా నకిరేకల్‌కు చెందిన నల్ల గంటి ప్రసన్న రాజుపై పోలీసులు కేసు నమోదు చేశారు. అక్రమంగా తరలిస్తున్న 4 పిస్టోళ్లు, 8 మ్యాగ్జిన్లు, 18 లైవ్ రౌండ్స్, 5 సెల్‌ఫోన్‌లు, ఓ కారు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆదిలాబాద్ ఎస్పీ గౌస్ ఆలం శుక్రవారం పోలీస్ హెడ్ క్వార్టర్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. వెంకట్‌రెడ్డి గతంలో జనశక్తి పార్టీలో పనిచేశారని ఆయనపై హత్య, హత్యాయత్నం, టాడా నేరాల్లో పది కేసులున్నాయి. ఈయన సూర్యాపేట జిల్లాలో తన స్నేహితుడి హత్యకేసులో ఓ వ్యక్తిని ప్రతీకారం తీర్చుకునేందుకు, ఉమ్మడి కర్నూల్ జిల్లాలో జనశక్తి పార్టీని నిర్మించేందుకు కొన్ని రోజులుగా ప్రయత్నిస్తున్నాడు. ఇందుకోసం నల్లగంటి ప్రసన్నరాజు ఆర్థిక సాయం అందించాడు. దిలీప్, హిమకాంత్ రెడ్డి శ్రీశైలంలో రుచుల రెస్టారెంట్‌లో పనిచేసే బిహార్‌కు చెందిన భైరవ్ అనే వ్యక్తి ద్వారా మొదటగా వారణాసిలోని కాశీకి పోయి అక్కడి నుంచి బీహార్ ముంగార్ రైల్వేస్టేషన్‌లో ఆయుధాలు సేకరించారు. వాటిని దిలీప్, హిమకాంత్ రెడ్డి కారులో తరలిస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు ఆదిలాబాద్ రూరల్ మండలం చాందా(టీ) వద్ద పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఆయుధాలతో పట్టుబడడంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించారు. ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి మరో ఇద్దరు నిందితులు వెంకట్‌రెడ్డి, ప్రసన్న రాజును గురువారం అరెస్ట్ చేసి ఆదిలాబాద్‌కు తీసుకువచ్చారు. మిగతా నిందితులను అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, బిహార్ రాష్ట్రాలకు పంపినట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ సురేందర్‌రావు, డీఎస్పీ జీవన్‌రెడ్డి, సీఐలు ఫణిందర్, సాయినాథ్, కరుణాకర్, ఎస్ఐ ముజాహిద్ ఉన్నారు.

బేలలో డిగ్రీ పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

ఆందోళన చేస్తున్న విద్యార్థులు, ఏబీవీపీ నాయకులు

బేల, నవంబర్ 22 : బేలలో డిగ్రీ పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేసి విద్యార్థుల ఇబ్బందులను దూరం చేయాలని ఏబీవీపీ జిల్లా హాస్టల్ కన్వీనర్ హరీశ్ రెడ్డి డిమాండ్ చేశారు. సమస్య సాధనకు గానూ శుక్రవారం బేలలో అంబేద్కర్ చౌక్ వద్ద విద్యార్థులతో కలిసి ఆందోళన చేపట్టారు. మండలంలోనే డిగ్రీ పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయాలని నినాదాలు చేశారు. అనంతరం తహసీల్దార్ రఘునాథ్‌రావ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా హాస్టల్ కన్వీనర్ హరీశ్ రెడ్డి మాట్లాడుతూ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కేంద్రానికి మార్చుకోవడం మానుకోవాలని అధికారులను కోరారు. యూనివర్సిటీ అధికారులు స్పందించి పునరాలోచించి డిగ్రీ పరీక్షా కేంద్రాన్ని బేలలో శాశ్వతంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా ఎస్ఎఫ్‌డీ కన్వీనర్ మనోజ్ రెడ్డి, తరుణ్, సాయిరెడ్డి, సుమిత్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

ఎదులాపురం, నవంబర్ 22 : ప్రస్తుత కాలంలో డిజిటల్ లావాదేవీలు పెరిగిన నేపథ్యంలో వాటిపై వయోవృద్ధులు, విద్యార్థులు అవగాహన కల్పించుకోవాలని ఆర్డీఓ వినోద్ కుమార్ అన్నారు. ఆదిలాబాద్‌లోని సరస్వతి శిశుమందిర్‌లో హెల్ప్ ఏజ్ ఇండియా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వయోవృద్ధుల సమాఖ్య సహకారంతో ఏర్పాటు చేసిన డిజిటల్ గురుకుల కార్యక్రమాన్ని ఆయన హాజరై మాట్లాడారు. సైబర్‌నేరాలు, డిజిటల్ లావాదేవీలు, ఇతరత్రా అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వయోవృద్ధుల సమాఖ్య అధ్యక్షుడు దేవీదాస్ దేశ్‌పాండే, కార్యదర్శి రాంకులకర్ణి, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, సుధాకర్, కిశోర్ పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

భైంసా, నవంబర్ 22 : భైంసాలోని ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో శుక్రవారం ఎమ్మెల్యే రామారావు పటేల్ లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. రాజశేఖర్‌కు రూ.19, 500, లింగురాం రూ.24 వేల చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఎనుపోతుల మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338964-All

BUSINESS OFFER

★సిబిల్ స్కోర్ పెంచబడును ఇంటి పై లోన్ / ఓపెన్ ప్లాట్ లోన్ / బిజినెస్ లోన్/పర్సనల్ లోన్ పెద్దపల్లి సంప్రదించవలసిన సెల్ నెంబర్ : 9346756075
NTK-00000

CHANGE OF NAME

I, JILLALA SWAPNA (Old Name) W/o. JILLALA SAJAN KUMAR R/o.H.No. 5-36/1, Sy. No. 110, Laxmi Srinivasa Colony, Naspur, Mancherial Dist, 504302, Telangana State, India, have Changed My name as JILLALA SWAPNA RANI (New Name) for all future Purposes.

పాస్‌పోర్ట్ పోయినది

నేను దర్శనం సాయికుమార్ తండ్రి దర్శనం సాయన్న, నివాసం: ఇ.నెం. 9-30, గ్రామం & మండలం సోన్, జిల్లా నిర్మల్, తెలంగాణ - 504105 నా యొక్క పాస్‌పోర్ట్ నెం. R5270345 తేది: 17-11-2024 రోజున సోన్ నుండి మాదాపూర్‌కు బైక్ పై ప్రయాణించగా ఎక్కడో పడిపోయినది. దొరికినవారు ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.
సెల్: 6301390443

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, జనగాం: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

బాసర ట్రిపుల్ ఐటీని తనిఖీ చేసిన ఎమ్మెల్యే

ట్రిపుల్ఐటీ వీసీతో మాట్లాడుతున్న ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

బాసర, నవంబర్ 22 : బాసర ట్రిపుల్ ఐటీని శుక్రవారం ముథోల్ ఎమ్మెల్యే రామారావుపటేల్ తనిఖీ చేశారు. ట్రిపుల్ఐటీలో సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల స్వాతి అనే విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడంతో విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన చేపట్టిన విషయం తెలిసిందే. దీంతో ఎమ్మెల్యే విద్యార్థుల ఆత్మహత్యలు ఎందుకు జరుగుతున్నాయో ఆరా తీశారు. ఏమైనా సమస్యలు ఉంటే తనకు నేరుగా ఫోన్ చేయాలని విద్యార్థులకు సూచించారు. ట్రిపుల్ఐటీ ఇన్‌చార్జి వీసీ గోవర్ధన్‌తో సమావేశమై ఆత్మహత్యల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను చర్చించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ట్రిపుల్ ఐటీ ఆధ్యాపకులు ఎమ్మెల్యేకు పలు సమస్యలు వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే వెంట బైంసా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజేశ్‌బాబు, నాయకులు వెంగల్‌రావు ఉన్నారు.

శిశు గృహ సేవలకు దాతలు ముందుకు రావాలి

శిశుగృహ నిర్వాహకులకు హీటర్ అందజేస్తున్న డీఎల్ఎస్ఏ కార్యదర్శి సౌజన్య, సేవ సమితి సభ్యులు

ఎదులాపురం, నవంబర్ 22 : చలికాలం దృష్ట్యా ఆదిలాబాద్‌లోని శిశు గృహ పిల్లల అవసరాల రీత్యా సత్యసాయి సేవ సమితి ఆధ్వర్యంలో వాటర్ హీటర్‌ను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి డీఎల్ఎస్ఏ కార్యదర్శి భోనగిరి సౌజన్య హాజరయ్యారు. సత్యసాయి బాబా జయంతి పురస్కరించుకుని శిశుగృహ సిబ్బందికి వాటర్ హీటర్‌తో పాటు పిల్లలకు వెచ్చని దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా డీఎల్ఎస్ఏ కార్యదర్శి సౌజన్య మాట్లాడుతూ శిశుగృహ పిల్లలను ఆదుకోవడానికి దాతలు ముందుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో సత్యసాయి సేవ సమితి అధ్యక్షుడు నర్సింహారావు, సభ్యులు గంగారం, విజయ్ రెడ్డి, అశోక్, వీణ, శిశు గృహ నిర్వాహకులు విజయ, స్వప్న పాల్గొన్నారు.

చెకుముకి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు

కుభీర్, నవంబర్ 22 : కుభీర్ హైస్కూల్‌లో జన విజ్ఞాన వేదిక అధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో పల్సి హైస్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. శుక్రవారం పల్సిలోని హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థినులు షేక్ ఆఫ్రిన్ బేగం, జీ నిఖిత, ఈ పావనిలను హెచ్ఎం దొంతుల సురేశ్, ఉపాధ్యాయులు అభినందించారు. జిల్లా స్థాయి టెస్టులోనూ రాణించాలని వారు ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు రాజశేఖర్, భాస్కర్, ఎర్రన్న, సాయికుమార్, మధుసూదన్, లింగమూర్తి, ఎల్లన్న, సంజీవ్ పాల్గొన్నారు.

దస్తురాబాద్ : పోటీ పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు

దస్తురాబాద్, నవంబర్ 22 : జన విజ్ఞాన వేదిక సైన్స్ టాలెంట్ టెస్ట్ పరీక్షలు నిర్వహించడం ద్వారా మూఢనమ్మకాలను నిర్మూలించడంలో ఎంతో ఉపయోగపడుతుందని మండల విద్యా అధికారి గంగాధర్ అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్షలు నిర్వహించారు. మండల స్థాయి టాలెంట్ పరీక్షల్లో ప్రథమ స్థానం మున్యాల, ద్వితీయ స్థానంలో దస్తురాబాద్ విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక అయ్యారు. వారికి ప్రశంసా పత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

దొడ్డు వడ్లకు సైతం రూ.500 బోనస్ ఇవ్వాలి

దస్తురాబాద్, నవంబర్ 22 : సన్న రకం వడ్లకు ఇచ్చే రూ.500 బోనస్‌ను దొడ్డు వడ్లను పండించిన రైతులకు సైతం రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని బహుజన కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర నాయకుడు పస్పుల వెంకన్న డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడికి అక్కడ కల్లాల మీద వడ్లు ఉన్నటువంటి పరిస్థితి కనిపిస్తుందన్నారు. దీంట్లో తేమ పేరు మీద 1కిలో, 2 కిలోల వరకు వడ్లు తొలగిస్తున్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట రైతులు ఉన్నారు.

ఆర్మీ ఉద్యోగానికి ఎంపికైన యువతికి సన్మానం

ఇంద్రవెల్లి, నవంబర్ 22: ఇంద్రవెల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సట్వాజీగూడ గ్రామానికి చెందిన కేంద్రె నిఖిత ఇండియన్ ఆర్మీలో ఎస్ఎస్‌టీకి ఉద్యోగానికి ఎంపికైంది. సట్వాజీగూడ ఫుడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినిని శుక్రవారం శాలువాతో సన్మానించారు. అనంతరం నాయకులు కలిసి విద్యార్థినికి ఆర్థిక సాయం అందజేశారు. ఆర్మీలో ఉద్యోగం సాధించిన కేంద్రె నిఖితకు గ్రామీణ ప్రాంతంలోని యువతులు ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వ ఉద్యోగాల్లో రాణించాలని నాయకులు సూచించారు. గ్రామపటేల్ ఫుడ్ చంద్రకాంత్, సట్వాజీగూడ ఫుడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఫుడ్ వరుణ్ పటేల్, నాయకులు ఎండీ మసూద్, ముకాడే ఉత్తమ్, ఎండీ జహీర్, అరవింద్, సాయినాథ్ పాల్గొన్నారు.

విజయం కోసం కష్టపడాలి

బాసర, నవంబర్ 22 : ముథోల్ లోని కేజీబీవీలో శుక్రవారం వ్యక్తిత్వ వికాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంపాక్ట్ మోటివేషన్ స్పీకర్ వాడేకర్ లక్ష్మణ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విజయం సాధించాలంటే ప్రతి ఒక్కరూ కష్టపడాలని, విద్యార్థి దశలోనే విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంగా చదవడం అలవర్చుకోవాలన్నారు. ఉన్నత శిఖరాలకు ఎదిగి గురువుల, తల్లిదండ్రుల పేర్లను నిలబెట్టాలన్నారు. కార్యక్రమంలో మోటివేషన్ స్పీకర్ సచిన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తప్పులు లేకుండా నమోదు చేయాలి

ఇచ్చోడ(సిరికొండ), నవంబర్ 22: సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను ఆన్‌లైన్‌లో తప్పులు లేకుండా నమోదు చేయాలని డీఎల్‌పీవో ఫణిందర్ సూచించారు. సిరికొండలోని ఎంపీడీవో కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్లు, సర్వే సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంప్యూటర్ ఆపరేటర్లు సర్వే వివరాలు తప్పులు లేకుండా ఆప్‌లోడ్ చేయాలన్నారు. ఆన్‌లైన్‌లో ఫార్మట్ ప్రకారం సర్వే వివరాలు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్ ఎంపీవో సంతోష్ కుమార్, ఏపీవో సంతోష్, కంప్యూటర్ ఆపరేటర్లు, సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

ఉట్నూర్ రూరల్, నవంబర్ 22: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ యాకుబ్ అన్నారు. శుక్రవారం లాల్‌టేకిడిలోని ప్రభుత్వ ఆదర్శ గురుకుల పాలిటెక్నిక్ కళాశాలలో వాలీబాల్, కబడ్డీ, షటిల్, ఖోఖో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ పోటీలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు వచ్చే నెలలో ఆదిలాబాద్‌లో జరిగే జిల్లా స్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. క్రీడల్లో రాణించేందుకు విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మతోన్మాద శక్తుల నుంచి రాష్ట్రాన్ని రక్షించుకుందాం..

నిర్మల్ అర్బన్, నవంబర్ 22: మతోన్మాద విద్వేష శక్తుల నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడుకుందామని సీపీఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి రాజన్న అన్నారు. శుక్రవారం నిర్మల్‌లోని టీఎన్‌జీవో సంఘ భవనంలో వామపక్ష పార్టీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ శాసన సభ ఎన్నికల తర్వాత తెలంగాణలో ప్రజల మధ్య మతపరమైన విభేదాలను పెంచేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని మెజార్టీ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నాయన్నారు.కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక ప్రజాస్వామ్య బావ ప్రకటన సూచిలో మెనకంజలో ఉన్నామన్నారు.

క్రీడా పరికరాలు అందజేత

బోథ్, నవంబర్ 22: ధన్నూర్(బీ) గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు శుక్రవారం క్రీడా పరికరాలు అందజేశారు. పాఠశాలలో క్రీడా పరికరాల కొరత విషయమై గ్రామాభివృద్ధి ఫోరం సోషల్ మీడియా గ్రూపులో పోస్ట్ చేశారు. గమనించి గ్రామానికి చెందిన ఐటీవల ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన చౌకి చంద్రకాంత్, షేక్ హైదర్, చిరు ఉద్యోగి రత్నాపురం లింగన్న పరికరాలు సమకూర్చారు. డాక్టర్ గంగారాం చేతుల మీదుగా క్రీడా పరికరాలను హెచ్ఎం రాజుకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు రావుల శంకర్, వ్యాయమ ఉపాధ్యాయులు సంగీత, షేక్ అలీ పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

ఎదులాపురం, నవంబర్ 22: పురుగుల మందు తాగి ఒకరు ఆత్మహత్య చేసుకున్నట్లు టూ టౌన్ సీఐ సీహెచ్ కరుణాకర్ రావ్ తెలిపారు. జైనథ్ మండలానికి ఎందిన మదస్తు వెంకటి (57) విద్యనగర్‌లోని హనుమాన్ ఆలయంలో వాచ్‌మెన్‌గా పని చేస్తున్నాడు. కొన్ని నెలలుగా చర్మవ్యాధితో బాధపడుతున్నాడు. చలికాలంలో చర్మవ్యాధి తీవ్రత పెరిగిపోవడంతో మనస్థాపానికి గురై గురువారం పట్టణంలోని తిరుపెల్లి రామాలయం సమీపంలో పురుగుల మందు తాగాడు. గమనించిన స్థానికులు రిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందినట్లు సీఐ తెలిపారు. కొడుకు రవి కిరణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టూ టౌన్ సీఐ తెలిపారు.

జిల్లా స్థాయిలో విద్యార్థుల ప్రతిభ

దస్తురాబాద్, నవంబర్ 22 : మున్యాల జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన దివ్యాంగుల విద్యార్థులు ఎం రజిని కుమార్, ఎండీ శారుఖ్ జిల్లా స్థాయిలో తమ ప్రతిభ చాటి ప్రథమ, ద్వితీయ బహుమతులు పొందారు. జిల్లా లెవల్ సీనియర్‌లో ఎం రజిని కుమార్ (పదో తరగతి) రన్నింగ్‌లో మొదటి స్థానంలో, షాట్‌పుట్‌లో ద్వితీయ స్థానంలో నిలిచాడు. అలాగే జూనియర్‌లో ఎండీ శారుఖ్ షాట్‌పుట్‌లో మొదటి స్థానం, క్యారమ్ బోర్డులో మొదటి స్థానంలో నిలిచాడు. వీరిని ప్రధానోపాధ్యాయుడు వామన్‌రావ్, పీఈటీ నవీన్, ఉపాధ్యాయులు అభినందించారు.

లోటుపాట్లు లేకుండా సర్వే చేయాలి

తాంసి, నవంబర్ 22: గ్